క్లుప్తంగా

సెల్‌ఫోన్ అప్పగింత



సెల్‌ఫోన్ అప్పగిస్తున్న ఎస్సై రమేశ్

సిర్పూర్(టి): మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన జరుపుల రాజు అనే యువకుడు తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకోగా.. ఆదివారం సిర్పూర్(టి) ఎస్సై డి.రమేశ్ పోలీసు సిబ్బందితో కలిసి సెల్‌ఫోన్ గుర్తించి బాధిత యువకుడికి అప్పగించారు. ఆధార్ కార్డు, ఫోన్ ఐఎంఈఐ నెంబర్లను సీఈఐఆర్ పోర్టల్‌లో అప్లోడ్ చేసి గుర్తించించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో 'టిఫిన్ బైఠక్'

కాగజ్‌నగర్‌టౌన్: కాగజ్‌నగర్ పట్టణంలోని త్రిశూల్ పహాడ్‌పై గల ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో టిఫిన్ బైఠక్ (సద్ది అన్నం) కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. అధిష్టానం ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న సీఐ సురేశ్

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై సీఐ సురేశ్ అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగేలా రోడ్డుపై వాహనాలు నిలుప కూడదని సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను తరలించకూడదని, నిబంధనలు ఉల్లంఘించడం, చట్టవ్యతిరేక పనులు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ రమేశ్, ఎస్సై రాజేశ్వర్, సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే సక్కు

ఆసిఫాబాద్: సీఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే ఆత్రం సక్కు జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం పార్టీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. అనారోగ్యంతో చికిత్స పొందిన జైనూర్ మండల కేంద్రానికి చెందిన నాజియాబేగంకు రూ.28వేలు, ఆసిఫాబాద్ మండలం చిర్రకుంటకు చెందిన యశ్వంత్‌రావుకు రూ.16వేలు, రాజూరకు చెందిన పుల్లయ్యకు రూ.60వేలు, మోతూడకు చెందిన శ్రీనివాస్‌కు రూ.24వేలతో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన వారికి చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చిలువేరు వెంకన్న, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం సద్వినియోగం చేసుకోండి

నస్పూర్: పట్టణ పరిధిలోని నస్పూర్‌కాలనీ మనోరంజన్ సముదాయంలో మంగళవారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు నిర్వహించే ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీజీఎం(పర్సనల్) అరవిందరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ ఆయుర్వేద వైద్య నిపుణుడు విశ్వనాథ మహర్షి ఆధ్వర్యంలో దీర్ఘకాలిక రోగాలు బీపీ, షుగర్, కీళ్లనొప్పులు, నడుం నొప్పులు వంటి వాటికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమున్న వారికి మందులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా మడేలయ్య బోనాల జాతర

నస్పూర్: పట్టణ పరిధిలో తెలంగాణ రజక సంఘాల సమితి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీశ్రీశ్రీ మడేలయ్య ఆషాఢ బోనాల జాతరను ఘనంగా నిర్వహించారు. సీసీసీ టౌన్ షిప్ నుంచి భక్తులు బోనాలు నెత్తిన ఎత్తుకుని ఊరేగింపుగా మడేలయ్య దేవాలయానికి చేరుకున్నారు. దేవుడికి బోనాలు సమర్పించి వారి మొక్కులను చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, కౌన్సిలర్ పూదరికుమార్, తెలంగాణ రజక సంఘాల సమితి మండల అధ్యక్షుడు దొడ్డిపట్ల రవీందర్, కార్యదర్శి తంగళ్లపల్లి బాబు, పుట్టపాక తిరుపతి, దరువుల పైడిద్ద, రాజయ్య పాల్గొన్నారు.

వాగొస్తే వైద్యం బంద్..!

- మండలానికి ఒక్కటే పశువైద్య కేంద్రం
- ఏళ్లుగా పశువైద్యాధికారి పోస్ట్‌ఖాళీ
- తీర్మానాలకే పరిమితమైన సబ్‌సెంటర్ల ఏర్పాటు
- మూగజీవాలకు అందని వైద్యం



జీవాలకు నట్టల నివారణ మందు వేస్తున్న సర్పంచ్ జగన్నాథరావు



కెరమెరిలోని పశువైద్య కేంద్రం

కెరమెరి: మండలంలో పశువులకు సరైన వైద్యం అందడం లేదు. కెరమెరి మండలం వైశాల్యంతో పాటు, భౌగోళికంగా అతి పెద్దగా ఉండడం వల్ల ప్రస్తుతం ఉన్న సిబ్బంది పశువులకు వైద్యం అందించాలంటే అష్టకష్టాలు పడుతున్నారు. కొన్ని ఏళ్లుగా సబ్‌సెంటర్ల ఏర్పాటును ప్రభుత్వం గాలికొదిలేసింది. ఫలితంగా మండలంలోని మూగజీవాలు, పశువులకు వైద్యం అందని ద్రాక్షగా మారింది. వర్షాకాలంలో పశు వైద్యాధికారులు, పాడి రైతులు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోంది. వాగులు, వంకలు అడ్డురావడంతో వైద్యం అందక పశువులకు ప్రమాదాలు తప్పట్లేదు. మండలంలోని అనార్‌పల్లి, కరంజివాడ మధ్యలో అనార్‌పల్లి పెద్దవాగు, లక్మాపూర్ దగ్గర లక్మాపూర్ వాగు ప్రవహించినప్పుడు పలు గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి నెలకొంటుంది. మండలంలోని 31 గ్రామ పంచాయతీలు ఉండగా, అందులో 146గ్రామాలు ఉన్నాయి. మొత్తం 53,028 మూగజీవాలు, పశువులు ఉన్నప్పటికీ, ఒకటే పశువైద్య కేంద్రం ఉండడంతో పాడి రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

మూగజీవాలు వివరాలు

పశువులు	: 18,507,	గేదెలు	: 624
మేకలు	: 33,253,	గొర్రెలు	: 644

కలగామారిన సబ్ సెంటర్ల ఏర్పాటు..

మండలంలో వేల సంఖ్యలో పశువులు, మూగజీవాలు ఉండడం వల్ల అనుకున్న సమయంలో వైద్యం అందడం లేదు. పశువైద్యాధికారి పోస్ట్ ఖాళీగా ఉండగా, అసిస్టెంట్ పశువైద్యాధికారి, ఒక అటెండర్ ఉన్నారు. గత కొన్నేళ్లుగా మండలంలోని నిసాని, ఖైరీ, అనార్‌పల్లి గ్రామాల్లో సబ్‌సెంటర్లను ఏర్పాటు చేయాలని మండల సభల్లో తీర్మానాలు చేస్తున్నప్పటికీ, ఆ తీర్మానాలకు విలువలేకుండా పోతుంది. వాస్తవంగా 2, 3వేల మూగజీవాలకు ఒక సబ్ సెంటర్ ఉండాల్సి ఉంది. కానీ ప్రభుత్వం ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

30కిలోమీటర్ల దూరం..

కెరమెరి మండల నలుదిక్కుల 30కిలో మీటర్ల దూరంలో వ్యాపించి ఉంది. పరంధోలి, నిషాని, గౌరీ, కొతారి మండల సరిహద్దు గ్రామాలుండగా, ఆయా గ్రామాల నుంచి మూగజీవాలకు పశువైద్యం కోసం రావాలంటే ఇబ్బంది పడాల్సి వస్తోంది. దీంతో అధికారులు తక్షణమే మండలంలో మరో మూడు సబ్‌సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు సిబ్బందిని కూడా నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం



వైశాల్యంలో కెరమెరి మండలం అతి పెద్దగా ఉండడం వల్ల పశువులకు అనుకున్న సమయంలో వైద్యం అందడం లేదు. గతం నుంచి పాడి రైతుల నుంచి కూడా సబ్‌సెంటర్ ఏర్పాటుకు వినతులు వస్తున్నాయి. కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి సబ్‌సెంటర్ల ఏర్పాటుకు కృషి చేస్తాం.

– పెందోర్ మోతీరాం, ఎంపీపీ

సబ్‌సెంటర్ ఏర్పాటు చేయాలి



కెరమెరికి వెళ్లాలంటే దారి మధ్యలో అనార్‌పల్లి పెద్దవాగు ఉంది. పైన ఎక్కడ వర్షం కురిసినా ఈ వాగు నిండి ప్రవహిస్తుంది. ఈ నేపథ్యంలో పశువులకు, జీవాలకు ఏదైనా వ్యాధి సోకితే వైద్యులు, ఇటు రాలేరు. మేము అటు వెళ్లలేము. దగ్గర్లో సబ్‌సెంటర్ ఏర్పాటు చేయాలి.

– కుమురం బొజ్జు, రైతు, కరంజివాడ

కార్మికుల వంటావార్పు..!



భోజనం చేస్తున్న కార్మికులు

కెరమెరి: గ్రామపంచాయతీ కార్మికులు ఆదివారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట వినూత్న నిరసన చేపట్టారు. వంటావార్పు చేసుకుని భోజనం చేశారు. సాయంకాలం వేళ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు చెందిన వారు ఒకేచోట చేరుకుని ప్రత్యేక వంటలు చేసుకున్నారు. తమ సమస్యలు నెరవేరే వరకు, ప్రతి రోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్మికులు వెంకటేశ్, శంకర్, రామిల్ల నరేశ్, తిరుసుల్ల సంతోష్, భీంరావు, వినేష్, స్వామి, మల్లేశ్, దత్తు, ప్రకాశ్, పాండు తదితరులున్నారు.

విద్యుత్‌షాక్‌తో గొర్రెలు మృతి

కాగజ్‌నగర్‌రూరల్: కాగజ్‌నగర్ మండలం అందవెల్లి సమీపంలో తెగిపడిన విద్యుత్ తీగ తగలడంతో మూడు గొర్రెలు మృత్యువాత పడ్డాయి. అందవెల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఆదివారం గొర్రెలను మేపేందుకు ఈజీగాం వైపు తీసుకెళ్లాడు. తిరిగి ఇంటికి తీసుకెళ్తుండగా కింద తెగిపడిన విద్యుత్ తీగను తాకడంతో మూడు గొర్రెలు మృతి చెందాయి. ఘటనా స్థలాన్ని విద్యుత్‌శాఖ సిబ్బంది పరిశీలించారు. ప్రభుత్వం స్పందించి పరిహారం అందించాలని బాధితుడు వేడుకున్నాడు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం



సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న రావి శ్రీనివాస్

పెంచికల్‌పేట్: కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ నాయకుడు రావి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం ఎల్కపల్లి సబ్ స్టేషన్ ఎదుట కార్యకర్తలతో ధర్నా నిర్వహించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు అతహాబేగ్, పోతెపల్లి సర్పంచ్ దాసరి చంద్రమౌళి, ఘనపురం బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

బురద రోడ్డుపై దిగబడిన ఆర్టీసీ బస్



దహెగాం: వర్షాకాలం బురద కష్టాలు మండలవాసులను వెంటాడుతోంది. మండలంలోని కుంచవెల్లి నుంచి పీకలగుండం మీదుగా వెళ్లే రహదారిపై నూతనంగా నిర్మించిన వంతెన వద్ద అప్రోచ్ రోడ్డుకు మట్టి పోసి వదిలేయడంతో ఆదివారం మంచిర్యాల డిపో ఆర్టీసీ బస్ కూరుకుపోయింది. వంతెన నిర్మించిన కాంట్రాక్టర్ అప్రోచ్ రోడ్డు పూర్తి చేయక పోవడంతో ఈ కష్టాలు వచ్చాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం నుంచి ఎటూ వెళ్లామన్నా.. ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని మండలవాసులు కోరుతున్నారు.

రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి



దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏఈవో రవితేజ

బెజ్జూర్: రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఈవో రవితేజ సూచించారు. ఆదివారం మండలంలోని ముంజంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో కొత్తగా పట్టా పాస్‌బుక్ వచ్చిన రైతులతో పాటు పోడు పట్టాదారుల నుంచి రైతుబీమా కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఇప్పటి వరకు రైతుబీమా దరఖాస్తు చేసుకోని రైతులు వెంటనే దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. రైతు మరణిస్తే రైతు బీమా ద్వారా నామినికి రూ.5 లక్షలు ప్రభుత్వం అందజేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 5లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గజం అశోక్, చాపిలే సత్యయ్య, రైతులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె



కెరమెరిలో నినాదాలు చేస్తున్న పంచాయతీ కార్మికులు

కెరమెరి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన నిరధిక సమ్మె ఆదివారానికి 11వ రోజుకు చేరింది. ఎన్ని రోజులైనా సమ్మె చేయడానికి వెనుకాడమని, ప్రభుత్వం దిగివచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని కార్మికులు తెలిపారు. సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం తమతో వెట్టి చాకిరి చేయిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి సీఐటీయూ మండల కన్వీనర్ కూటికల ఆనంద్‌రావు మద్దతు పలికారు. కార్మికులు వెంకటేశ్, శంకర్, రామిల్ల నరేశ్, తిరుసుల్ల సంతోష్, భీంరావు, వినేష్, స్వామి, మల్లేశ్, దత్తు, ప్రకాశ్, పాండు తదితరులు పాల్గొన్నారు.

పొర్లుదండాలతో నిరసన

ఆసిఫాబాద్: తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మె ఆదివారం 11వ రోజుకు చేరింది. నిరసన కార్యక్రమాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో పొర్లు దండాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమ సమస్య పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు మాట్ల రాజు, సమ్మయ్య, మహేశ్, నగేశ్, వెంకటేశ్, సోము, జుగాది రావు, రాము, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్త పీఆర్సీ అమలు చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్: కొత్త పీఆర్సీని అమలు చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సంజయ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పీఆర్సీ కాలం ఐపోయి కాలాతీతం అయినందునా, వెంటనే పీఆర్సీ కమిటీని నియమించి తక్షణమే ఐఆర్ ప్రకటించాలన్నారు. ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు, ప్రమోషన్‌లు చేపట్టాలని, పాఠశాలల్లో స్కావెంజర్లను నియమించాలని, పాఠశాల విద్యార్థులకు రావాల్సిన పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుకారం, రాష్ట్ర కార్యదర్శి మాణిక్‌రావు, రాజశేఖర్, సులేమాన్, లక్ష్మణ్, సంతోష్ తదితరులున్నారు.

గోరింట సంబురం





రెబ్బెన: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రంలోని మహిళలు గోరింటాకు సంబురాలను ఘనంగా నిర్వహించుకున్నారు. మహిళలంతా ఒకచోట చేరి గౌరీదేవికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఒకరికిఒకరు గోరింటాకు పెట్టుకున్నారు. ఎర్రగా పండిన చేతులను చూసుకుని మురిసిపోయారు. కార్యక్రమాల్లో రెబ్బెన సర్పంచ్ అహల్యాదేవి, బీఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, జిల్లా నాయకురాలు మన్యం పద్మతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్..

సోలార్ సిస్టం.. నిరుపయోగం



కెరమెరి: మండలంలోని జోడేఘాట్‌లో ఐటీడీఏ అధికారులు ఏర్పాటు చేసిన సోలార్ సిస్టం నిరుపయోగంగా మారింది. గతంలో కుమురం భీం భవన నిర్మాణానికి కావాల్సిన నీటి కోసం బోరు వేసి సోలార్ ద్వారా నీటిని అందించారు. మూడేళ్ల వరకు బాగానే పని చేసినా.. తర్వాత దానికి ఉన్న బోరు మాయమైంది. ప్రస్తుతం నిరుపయోగంగా మారడంతో రూ. 2 లక్షల నిధులు బూడిదలో పోసిన పన్నీరులా మారింది.

– సంబంధిత అధికారి: నజిమొద్దీన్, ఏఈ ఐటీడీఏ, ఫోన్: 86394 55036

భక్తిశ్రద్ధలతో బోనాలు







కౌటాల మండల కేంద్రానికి సమీపంలోని గుట్టపై కంకలమ్మ దేవి– కేతేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం బోనాల పండుగను జరుపుకొన్నారు. మహిళలు బోనాలతో కోదండా రామాలయం నుంచి కంకలమ్మ ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. కౌటాల సర్పంచ్ వొజ్జల మౌనిశ్ పట్టువస్త్రాలు సమర్పించి పూజలు చేశారు. అలాగే కాగజ్‌నగర్ పట్టణంలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఆయన సతీమణి కోనేరు రమాదేవి, జెడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, ఆయన సతీమణి రుక్మిణి దేవి, అమ్మవారికి బోనాలతో పాటు పట్టువస్త్రాలు సమర్పించారు. పట్టణంలోని సర్‌సిల్క్ మహాంకాళి ఆలయం, ఈఎస్ఐ ఆవరణలోని నల్ల పోచమ్మ అమ్మవారికి పూజలు చేశారు. పోతురాజులు, శివసత్తుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

– కౌటాల/కాగజ్‌నగర్‌టౌన్

నేడు గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

బెల్లంపల్లి: బెల్లంపల్లిలోని తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కాసిపేట బాలుర గురుకుల ఆర్ట్స్ కళాశాలలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశం కోసం ఈ నెల 17వ తేదీ(సోమవారం) స్పాట్ అడ్మిషన్లను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో ఖాళీ సీట్లు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలిపారు. ఎంఈసీ గ్రూపులో 24సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఇందులో ఎస్సీ-20, ఎస్టీ-2, మైనార్టీ-1, ఓసీ-1వర్గాలకు కేటాయించినట్లు తెలిపారు. సీఈసీ గ్రూపులో 20సీట్లు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందులో ఎస్సీ-16, ఎస్సీ-1, ఎస్టీ-1, మైనార్టీ-1, ఓసీ-1 చొప్పున ఆయా సామాజికవర్గాల విద్యార్థులకు రిజర్వు చేసినట్లు వివరించారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4:30గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. 95051 77154, 9948575365, 7995019572 నంబర్లను సంప్రదించాలన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కొమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా:
9010608462
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కొమురంభీం ఆసిఫాబాద్ :
తిరుపతి, ACO - 7997958206
సిర్పూర్ కాగజ్‌నగర్ : కె.సాయికుమార్, S.R. - 7672055661
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899